విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 03 జూన్ 2025 8 పేజీలు

పేదల సొంతింటి కల కలగానే మిగులుస్తారా ?

- పట్టణాల్లో 2సెంట్లు, గ్రామాల్లో 3సెంట్లు చొప్పున స్థలాలు మంజూరు చేయాల్సిందే
- ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తైనా ఇంకా పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని, గత ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి ఆరోపించారు. సోమవారం తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట, సీపీఐ నాయకులు, పేదలు, కార్మికులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం గత ఎన్నికల హామీలను నెరవేర్చాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో 32లక్షల మందికి పట్టాలు ఇచ్చారని, అందులో సెంటు, సెంటున్నర స్థలాలు ఇస్తుంటే సరిపోవని సీపీఐ పార్టీ ఆందోళన చేపట్టిందని గుర్తు చేశారు. గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు చొప్పున స్థలాలు మంజూరు చేయాలన్న తమ పార్టీ డిమాండ్ పై అప్పటి వైసీపీ ఎదురుదాడి చేసిందన్నారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు పలు సభల్లో గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు చొప్పున అర్హులకు స్థలాలు ఇవ్వాలని, వారు అధికారంలోకి వస్తే ఆ విధంగా స్థలాలు మంజూరు చేస్తామని హామీలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. ప్రభు త్వాన్ని నడిపిన అనుభవం ఉండి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అవగాహన ఉన్న చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను ప్రకటించారన్నారు. అయితే అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తైనప్పటికీ ఆ వాగ్దానాలను అమలు చేయలేకపోయారని మండిపడ్డారు. పింఛన్ తప్ప ఏ ఒక్క హామీనైనా కూటమి ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రశ్నించారు. పోలవరం, అమరావతి చుట్టూర దృష్టి మర్లించి, రాష్ట్ర ప్రజల స్థితిగతులను గాలికొదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు పేద ప్రజలకు సొంతింటి కలను కలగానే మిగిలిస్తున్నాయని, సొంతగూడు కోసం పేదలు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఆ మేరకు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన గ్రామీణ ప్రాంత వాసులకు 3సెంట్లు, పట్టణ ప్రాంతాల వారికి 2సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షలు చొప్పున అందజేయాలని కోరారు. ఈ విషయంగా ఏడాది నుంచి పలు దఫాలుగా సీపీఐ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మొద్దునిద్రలో ఉంటోందని, ఇప్పటికైనా అర్హులైన పేద వర్గాలకు ఇంటి స్థలాలు మంజూరు చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె శివారెడ్డి,నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్,నగర కార్యవర్గ సభ్యులు ఎన్ శివా,ఎన్ డి రవి,కే వై రాజ,పద్మ నాభరెడ్డి,రామక్రిష్ణ,బలరాం, రత్నమ్మ. శ్రీరాములు, శివ,విజయ, రామమూర్తి,కాలయ్య,మునిశ్వర్, ప్రమీల,వెంకటేష్ ,బాష తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు న్యాయం చేస్తాం

- తిరుపతి కలెక్టర్ భరోసా

విశాలాంధ్ర - తిరుపతి : మామిడి రైతులకు తగు న్యాయం చేసేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని తిరుపతి కలెక్టర్ ఐ.వెంకటేశ్వర్లు మామిడి ధరల స్థిరీకరణ కమిటీ, మరియు రైతు సంఘ నేతలకు హామీ ఇచ్చారు. సోమవారం పలు రైతు సంఘ నేతలు, జిల్లా కలెక్టర్ ను పిజిఆర్ఎస్ లో కలిసి

2లో

ఇంటి స్థలాల కొరకు తాసిల్దార్‌కు వినతి పత్రం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

విశాలాంధ్ర-రేణిగుంట: అర్బన్ లో రెండు సెంట్లు రూరల్ ప్రాంతంలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామని ఏడాది గడిచిన ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు ప్రశ్నించారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రేణిగుంట తాసిల్దార్ కార్యాలయం ముందు ఇంటి స్థలాల కొరకు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తాసిల్దార్ సురేష్ బాబుకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచ్చలవిడిగా అబద్ధపు హామీలు ఇచ్చి నేడు ఒక హామీను కూడా అమలు చేయకపోవడం ఏమిటని అన్నారు. సూపర్ సిక్స్‌లో కనీసం ఒక సిక్స్ అయినా ఎప్పటికీ కొడుతారో అని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఇంతవరకు ఇంటి స్థలాల మాటే అనుకోక పోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు తులసిరాజన్, వైఎస్ మణి, మురళి, కార్తీక్, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో

3 సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

సూపర్ 6 పథకాలు సంపూర్ణంగా అమలు చేయలేని రాష్ట్ర ప్రభుత్వం

దేశంలో అప్ ప్రజాస్వామిక పాలన కొనసాగడం బాధాకరం : సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చిన్నం పెంచలయ్య అభిప్రాయపడ్డారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో అప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా కూడా ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో పూర్తి వైఫల్యం చెందిందని వారు తీవ్రంగా విమర్శించారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని, మావోయిస్టులతో చర్చలకు వెనకడుగు వేస్తూ ట్రంప్ ఆదేశాలను మాత్రం జి హుజూర్ అంటూ యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుందని బడా కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ము కాసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలాలు ఇవ్వాలని, అదేవిధంగా నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల నిర్మాణానికి మరియు చిన్న సన్నకారు రైతుల రుణమాఫీలకు నిధులు అడిగితే ఇవ్వలేని ప్రభుత్వాలు బడా కార్పొరేట్ వ్యవస్థలకు వేలకోట్ల రూపాయలు మాఫీ చేయడానికి మాత్రం ఉవ్విళ్ళుఊరుతున్నాయని ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను భారత కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సి.సుధాకర్ రెడ్డి సిపిఐ నాయకులు నాగేంద్ర ,పార్థసారథి, ఆనంద్, బాలు, టి రమణయ్య, చెంచమ్మ , అశోక్, వెంకట కృష్ణయ్య, ఓ కుమార్, లక్ష్మి లవకుశ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి) వినతిపత్రం సమర్పించారు. మామిడికి ప్రస్తుత ధరల ప్రకారం కిలో కు 30 రూపాయలు గిట్టుబాటు ధరకల్పించాలని, మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని, టేబుల్ వెరైటీలకు గిట్టుబాటు ధర కల్పించాలని తదితర డిమాండ్లు సాధనకై ఉద్యమం సాగించబోతున్నట్లు కలెక్టర్ కు వివరించారు. గత 6 సంవత్సరాలుగా ప్రతి ఏడాది గిట్టుబాటు ధరకోసం రోడ్డెక్కే దుస్థితి మామిడి రైతులకు వస్తోందని , ఇలాంటి పరిస్థితి రానీయకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని ధరల స్థిరీకరణ కమిటీ కన్వీనర్ డాక్టర్ టి. జనార్దన్, రైతు సంఘ నేతలు ఏ. రామానాయుడు, ఎం గోపాల్ రెడ్డి, హేమలత, వెంకయ్య లు కలెక్టర్ ను కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యదర్శి మరియు చిత్తూరు కలెక్టర్,లతో ఇదే సమస్య పై నిత్యం సంప్రదిస్తున్నామని మామిడి రైతులని తప్పక ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఒకటి, రెండు రోజుల్లో మామిడికి మద్దతు ధర కల్పించే దిశగా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు.. ఈకార్యక్రమంలో మామిడి రైతు సంఘం నేత లు, బెల్లంకొండ శ్రీనివాసులు, అయ్యప్ప నాయుడు,, పద్మ నాభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా.

విశాలాంధ్ర- చిత్తూరు: నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే 5 లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు చిత్తూరు అర్బన్ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ నగర కార్యదర్శి గోపినాథ్ నాయకత్వంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ధర్నాలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో వేలాది మంది. తలదాచుకోవడానికి గూడు లేక ఎస్సీ,ఎస్టీ,బీసీ ముస్లిం మైనార్టీలు బాడుగ ఇంట్లో నివసిస్తూ ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం పట్టణ ప్రాంతాల్లో2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వమే మంజూరు చేసి, ఇంటి నిర్మాణం చేపట్టి నిరుపేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని గతంలో నిరుపేదలు అర్జీలు పెట్టుకున్నారని అర్జీలను ఆయా గ్రామ వార్డు సచివాలయాలకు ఎంక్వయిరీ కోసం పంపుతామని తాసిల్దారు హామీ ఇచ్చారు కానీ ఏ వార్డు సచివాలయం అధికారులు సిబ్బంది ఎంక్వయిరీ చేయకపోవడం శోచనీయమన్నారు ఇప్పటికైనా అర్బన్ తాసిల్దార్ నిరుపేదలు ఇచ్చిన అర్జీలను ఆయా వార్డు సచివాలయ అధికారులు పార్టీలకు అతీతంగా,కులమతాలకు అతీతంగా, ఎంక్వయిరీ చేసి అర్హత గల ప్రతి నిరుపేదను లబ్ధిదారుగా గుర్తించి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి.సి. గోపీనాథ్, పార్టీ సీనియర్ నాయకులు కే. మణి, బి.కుమారి, కె.రమాదేవి, ఎం. విజయ్ కుమార్,ఎల్లా రెడ్డి, ఏ. కవిత, హెచ్. బాలాజీ రావు, పి. రఘు , టి. సి. మహేష్,ఎస్. రమేష్ బాబు తో పాటు అర్జీదారులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జైన్ దేవాలయాన్ని సందర్శించిన తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు

విశాలాంధ్ర – తడ : మండల పరిధిలోని అక్కంపేట వద్దగల జైన్ దేవాలయాన్ని సోమవారం తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ గారు సందర్శించారు. బిజెపి పార్టీ బలోపేతానికి కార్యకర్తల తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సనాతన ధర్మాన్ని, హిందూ సాంప్రదాయాన్ని పరిరక్షించే విధంగా బిజెపి చర్యలు తీసుకుంటూ దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న నాయకుడి గా ప్రధానమంత్రి మోదీ గారికే దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేసే విధంగా కార్యకర్తలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈయన వెంట ఆదినారాయణ రెడ్డి, తేజా రెడ్డి, కృష్ణమూర్తి, గోపి ఆచారి, కిరణ్ గౌడ్ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

యోగ వలన మానసిక ప్రశాంతత: చిత్తూరు కలెక్టర్



విశాలాంధ్ర – పెనుమూరు: మండలంలోని పులుగుంటి శివాలయం వద్ద సోమవారం ఉదయం ఆరు గంటల నుండి 8:30 వరకు యోగాసనాలు నిర్వహించి దీనివలన ఇక ప్రశాంతత ఉంటుందని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ యోగా దినోత్సవం భాగంగా పెనుమూరు మండలం పులికొండ వద్ద నిర్వహించడం జరిగిందన్నారు కార్యక్రమంలో మణికంఠ చందోల్. డిఆర్ఓ కే మోహన్ కుమార్. పర్యాటకశాఖ అధ్యక్షులు గౌరీ. చిత్తూరు డిఆర్ఓ శ్రీనివాసులు. ఎస్సీ సెట్ కాలేజీ విద్యార్థులు. పెనుమూరులో ఉన్నటువంటి టిడిపి నాయకులు అధికారులు అనధికారులు అందరూ పాల్గొన్నారు.

మల్లంగుంటలో ఇంటి వద్దకే రేషన్ పంపిణీకి శ్రీకారం

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

విశాలాంధ్ర –తిరుపతి రూరల్:తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట పంచాయతీలో ఇంటివద్దకే రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సోమవారం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి ఆయన వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ బియ్యం, నిత్యావసర సరుకులు వారి నివాసాల వద్దకే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కార్యకర్తలు, అధికారులు, కూటమి నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ సరుకులు అందజేశారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే నాని, "కరోనా సమయంలో వైసీపీ ప్రభుత్వం రేషన్ పంపిణీలో భారీ అవకతవకలకు పాల్పడిందని,కేంద్రం పంపిన బియ్యాన్ని తమదిగా ప్రచారం చేసి, రాష్ట్రం తరఫున ఇవ్వాల్సిన బియ్యం బీరు ఫ్యాక్టరీలకు అమ్ముకున్న ఘనత వారిదే," అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ప్రకారం, ఇకపై ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు రేషన్ దుకాణాల్లో అందుబాటులో ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. జూన్ 1వ తేదీ నుంచే ఈ విధానం అమల్లోకి వచ్చిందన్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు షాపులు తెరిచి ఉంటాయని చెప్పారు. "ఇప్పటి విధానం ద్వారా లబ్ధిదారులు తాము అనుకూలంగా ఉండే సమయంలో వెళ్లి సరుకులు తీసుకోవచ్చు," అని తెలిపారు. రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి అక్రమాలకు చోటు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే నాని తెలిపారు. రేషన్ డీలర్లు గనుక తప్పు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల అవసరాలను గుర్తించి కొత్త విధానాన్ని అమలు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌లకు ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కుటుంబాన్ని వ్యక్తిగతంగా పలకరిస్తూ, అభివాదం చేస్తూ ముందుకు సాగిన ఎమ్మెల్యే హృద్యత స్థానికులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, గ్రామస్థులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాలకు వైభవంగా ధ్వజారోహణం

విశాలాంధ్ర – తిరుపతి : తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం 07.02 – 07.20 గంటల మధ్య మిథున లగ్నంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణ నడుమ గరుడ చిత్రంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు. అనంతరం శ్రీవారి ఆస్థానం ఘనంగా జరిగింది. అంతకుముందు శ్రీగోవిందరాజస్వామివారు, ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివార దేవతలు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించారు. ఈ ఊరేగింపు ద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారని ప్రతీతి. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. మిథున లగ్నంలో శ్రీ గోవిందరాజస్వామి వారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఎన్ని దానాలు చేసినా ధ్వజారోహణకార్యంలో గరుడారోహణం చేసిన పుణ్యంతో సాటిరాదని పురాణాలు చెబుతున్నాయి. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. సమాజశ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుంది. బ్రహ్మోత్సవాలకు టిటిడి ఏర్పాట్లు: శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. మూలవిరాట్ తోపాటు వాహనసేవలను భక్తులు సంతృప్తిగా దర్శించుకునేందుకు వీలుగా విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టారు. ప్రధానంగా జూన్ 06న గరుడ వాహనం, జూన్ 09న రథోత్సవం, జూన్ 10న చక్రస్నానం జరుగనున్నాయి. వాహనసేవల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులతో సమన్వయం చేసుకునేలా చర్యలు చేపట్టారు. వాహనసేవలను భక్తులు తిలకించేందుకు వీలుగా రైల్వేస్టేషన్, విష్ణునివాసం, గోవిందరాజస్వామి పుష్కరిణి ప్రాంతాల్లో డిజిటల్ స్క్రీన్లు(ఎల్ఇడి)లు ఏర్పాటు చేశారు. ఆలయం, పరిసర ప్రాంతాలను విద్యుద్దీపాలు, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. క్యూలైన్ల క్రమబద్ధీకరణ కోసం తగినంత మంది శ్రీవారి సేవకులను కేటాయించారు. భక్తులకు అన్నప్రసాదాలు, వాహన సేవల్లో మజ్జిగ, తాగునీరు పంపిణీకి ఏర్పాట్లు చేశారు. హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వాహనసేవల ముందు ఆకట్టుకునేలా నిపుణులైన కళాకారులతో భజనలు, కోలాటాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో మొదటిరోజు కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు కల్యాణమండపంలో స్నపనతిరుమంజనం వేడుకగా జరుగనుంది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పలు రకాల పండ్లరసాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేస్తారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ, రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహన సేవ జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు రాత్రి 07 గంటల నుండి 9.00 గంటల వరకు పెద్దశేషవాహనంపై స్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు. పెద్ద శేష వాహనం విశిష్టత: పెద్ద శేషుడు ఏడుకొండలకు, ఏడులోకాలకు సంకేతంగా ఏడుపడగలు గల ఆదిశేషుడు. వాహనరూపంలో శ్రీగోవిందరాజ స్వామిని స్తుతిస్తూ, స్వామికి మంచం, పరుపు, ఛత్రం మూడూ తానే అయి 'శేషశాయి' అనే పేరును సార్థకం చేస్తున్నాడు. శ్రీవారికి విశ్రాంతికీ, సుఖనిద్రకూ కారణమవుతున్నాడు. తనను, శేషుణ్ణీ దర్శించే భక్తుల్ని కాపాడుతానని, మీరందరూ శేషుని వలే నాకు నిత్యసేవకులుగా ఉండి సత్ఫలాలు పొందాలని ఈ వాహనసేవ ద్వారా స్వామివారు ప్రబోధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్.శాంతి , ఏఈవో శ్రీ కె.మునికృష్ణారెడ్డి , శ్రీవారి సేవకులు ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- టిడిపి యువనేత నాగమల్లి దుర్గాప్రసాద్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ యువనాయకుడు, మాజీ కౌన్సిలర్ మీడియా కోఆర్డినేటర్ నాగమల్లి దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని 23వ వార్డు పరిధిలోని చౌక దుకాణం వద్ద ప్రజలకు బియ్యం, చక్కెరను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఎండీయూ వాహనాల ద్వారా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. అది ప్రజలకు మేలు చేయకపోగా కష్టాలను తెచ్చిపెట్టిందన్నారు. గత ప్రభుత్వం ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకులను ఇంటింటికి అందజేస్తామని చెప్పిందన్నారు. అయితే అది మాటలకే పరిమితం అయిందన్నారు. ఎండీయూ వాహనాలు వీధి చివరన పెట్టుకోవడంతో కార్డుదారులు అక్కడికి పరుగులు తీయాల్సి వచ్చేదని తెలిపారు. వేచి చూసి నిత్యావసర సరుకులు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఆ వాహనం ఎపుడు వస్తుందో తెలియని ప్రజలు తమ జీవనాధారం మానుకుని గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందనిచెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎండీయూ వాహనాలను రద్దు చేసి పాత రేషన్ విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. దీంతో ప్రజలు 1 నుంచి 15వ తేదీలోపు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 8గంటల వరకు ఎపుడైనా బియ్యం తదితర వస్తువులను తీసుకునే వెసలుబాటు లభించిందన్నారు. ఇక దివ్యాంగులు, వృద్ధులకు 1 నుంచి 5వ తేదీలోపు మధ్యాహ్నం 12 నుంచి 4గంటల లోపు ఇంటి వద్దకే నిత్యావసర సరుకులు అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నార్నారు. అనంతరం ఆయన కార్డుదారులకు నిత్యావసర సరుకులను అందజేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు ఎన్. వినయ్‌కుమార్, రేషన్ డీలర్, వార్డు ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మెనూలో మార్పు శిక్షణ "కార్యక్రమం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండే విధానంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి మండలానికి చెందిన 84 పాఠశాలల నుండి వంట వండేవారు రావడం జరిగినది.చదువుకునే విద్యార్థులకు ఇప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం సన్న బియ్యంతో ఆకుకూరలు గుడ్లు , రసం వంటి భోజనం వండడంలో తర్ఫీదు ఇవ్వడం జరిగినది. ఈ నెల 12వ తారీకు ప్రభుత్వ పాఠశాలలు పున ప్రారంభించడం జరుగుతున్నది.పీఎం పోషణ్ కోసం క్రింద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మహిళా రిసోర్స్ పర్సన్ జ్యోతి వంట వండేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,అనుసరించవలసిన పరిశుభ్రత నియమాలగురించి తెలియజేయగా,స్టేట్ రిసోర్స్ పర్సన్ శశి కుమార్ మధ్యాహ్న భోజన పథకంలో చోటు చేసుకున్న మార్పులు ఎండిఎం వర్కర్స్ ఎదుర్కొనే సమస్యలు పరిష్కారాల గురించి తెలియజేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ సి ఆర్ పి రామచంద్ర మధ్యాహ్నం భోజన పథకం మానిటర్ రింగ్ వ్యవస్థ గురించి డెమో ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ట్రైనర్లు వంటవండి డెమో చేసి చూపించడం జరిగినది.

విత్తనశుద్ధి తప్పనిసరి

విశాలాంధ్ర - గంగవరం: రైతులు విత్తనశుద్ధి తప్పనిసరని ఏ డీ శివకుమార్ రైతులను కోరారు.మండలంలోని జీడిమాకులపల్లి గ్రామంలోసోమవారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా కలికిరి కే వీ కే కేంద్ర సమన్వయ కర్త మంజుల ఖరీఫ్ సీజన్లో రైతులు వేసుకోవాల్సిన పంటలపై అవగాహన కార్యమం నిర్వహించారు. వేరుసెనగ పంట సాగు పై అవగాహన కల్పించారు. పంట సాగు నుటనపద్ధతులు, పంటలో కలుపు నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.కార్యక్రమంలో రైతులు వ్యవసాయ అధికారిని హేమలత పాల్గొన్నారు.

నవరత్నాల పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జగనన్న

నయవంచకుడు చంద్రబాబు

నవరత్నాల పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జగనన్న

కరోనా సమయంలో కూడా పథకాలు అమలు - కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఒక్క పథకం అమలు

వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరణ

రాజ్యసభ సభ్యులు మేడా రఘునాధరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర – నాయుడు పేట: అన్నివర్గాల ప్రజలను నమ్మించి మోసం చేసిన నయవంచకుడు చంద్రబాబు అని రాజ్యసభ సభ్యులు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు మేడా రఘునాధరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యలు అన్నారు. ఆదివారం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలను నమ్మించి మోసం చేసిన చంద్రబాబు పరిపాలనకు నిరసనగా ఈ నెల 4న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మొద్దు నిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని మేల్కొలుపుదాం అన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు సూపర్-6 హామీలతో అరచేతిలో వైకుంఠం చూపించారని, ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడిచినా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. పేదలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టకుండా రెడ్ బుక్ పాలనపైనే దృష్టిసారి స్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో నవరత్నాల పథకాల ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. కరోనా సమ యంలో కూడా ప్రజలకు అండగా నిలుస్తూ అన్ని పథకాలను అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, నాయకులు కట్టా భవానీశంకర్ రెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, కటకం జయరామయ్య, మద్దాలి సోమశేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మునస్వామినాయుడు, పేట చంద్రారెడ్డి, పేర్నాటి రాహుల్, మెస్ భాస్కర్ రెడ్డి, పాలూరు దశరధరామిరెడ్డి, కరణం రఘునాయుడు, జెట్టివేణుయాదవ్, తన్నమాల రమణయ్య, గుడ్ల వెంకట్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం కార్యక్రమానికి పోలీసుల అనుమతి కోరిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర - పుంగనూరు: వైయస్సార్ పార్టీకి చెందిన చిత్తూరు మాజీ ఎంపి ఎన్ రెడ్డప్ప మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష మండల ఎంపిపి భాస్కర్ రెడ్డి నాయకులు ఫక్రుద్దీన్ షరీఫ్ రాజశేఖర్ రెడ్డి ఖాదర్ బాషా బృందం జూన్ 4న వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో పట్ట ణంలో జరిగే వెన్నుపోటు దినం ర్యాలీకి సోమవారం రోజున పుంగనూర్ అర్బన్ సిఐ సుబ్బరాయుడు ను అనుమతి కోరడం జరిగింది ఈ సందర్భంగా మాజీ ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ జూన్ 4న జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమ నిర్వహణకు మూడు గంటల సమయం కావాలని అలాగే మూడోప్ప సర్కిల్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ ర్యాలీలో మాజీ మంత్రివర్యులు పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పాల్గొనడం జరుగుతుందని తెలియజేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు కల్పించాలని కోరామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార దినోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర – నాయుడు పేట: తిరుపతి జిల్లా నాయుడుపేట లోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార దినోత్సవ కార్యక్రమంలో ప్రజా సమస్యలను పరిశీలిస్తున్న నాయ ుడుపేట తాసిల్దార్ రాజేంద్ర. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మం డల సర్వేయర్ చరణ్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ గణేష్, కలిపేడు వీఆర్ఓ మురళీలు ఉన్నారు.

యోగాంధ్రను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: యోగాంధ్రను విజయవంతం చేద్దామని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్ రావు అన్నారు. 18వ వార్డు పరిధిలో సోమవారం సచివాలయ సిబ్బంది ఝూన్సీతో టీడీపీ నాయకులు కలిసి యోగాంధ్ర రిజిస్ట్రేషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జూన్ 21న సుమారు 2కోట్ల మంది యోగాసనాలు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందోన్నారు. అందులో భాగంగా నెలరోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర యాప్లో తమ పేరును ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మానసికంగా, శారీరకంగా ఎంతో ప్రశాంత చేకూరుతుందన్నారు. యోగా ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలని తెలిపారు. జూన్ 21న విశాఖలో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొనే యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, వన్నెకుల క్షత్రియ సంక్షేమ సంఘం డైరెక్టర్ మిన్నల రవి, నాయకులు పేట బాలాజీరెడ్డి, దొరైరాజ్ రెడ్డి, మునిరాజాయాదవ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పసుపులేటికి ఎమ్మెల్యే అభినందనలు

విశాలాంధ్ర– తిరుపతి : రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. విజయవాడలోని లేపాక్షి భవన్ లో సోమవారం ఉదయం డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరై పుష్పగుచ్ఛం ఇచ్చి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ను అభినందించారు. హరిప్రసాద్ నేతృత్వంలో హస్తకళల అభివృద్ధి సంస్థ అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా, పార్టీ పీఏసీ మెంబర్ గా హరిప్రసాద్ చేసిన సేవ ఎనలేనిదని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్ కుటుంబ సభ్యుల తో పాటు తిరుపతికి చెందిన జనసేన నాయకులు పలువురు పాల్గొన్నారు.

ప్రధానపాధ్యాయునికి ఘన సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి పట్టణం లోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చి ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన తీగల వెంకటయ్య సోమవారం శ్రీకాళహస్తి ఏపీటీఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఫెడరేషన్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటాద్రి, రాష్ట్ర పూర్వ ఆడిట్ కమిటీ కన్వీనర్ సుధాకర్, జిల్లా బాధ్యులు గోపాల్, వెంకటేశ్వర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు పి రాధాకృష్ణ, ముని సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరం స్వామిని మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుప్పాల వెంకట రమణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామిఅమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం నాయకుడు గురవయ్య మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర - తొట్టంబేడు: రజకసంఘం నాయకుడు గురవయ్య మృతి పార్టీకి తీరని లోటు అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్రెడ్డి తల్లి బృందమ్మ అన్నారు. తొట్టంబేడు మండలం ఇలగనూరుకు చెందిన టీడీపీ రజకసంఘం నాయకుడు గురవయ్య భార్య ఆరు నెలల క్రితం మరణించింది. దీంతో దిగులుతో ఆయన మంచం పట్టి సోమవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బొజ్జల బృందమ్మ, అక్కడికి చేరుకుని ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామన్నారు. అనంతరం గుర్రప్పనాయుడుకండ్రిగ దళితవాడకు చెందిన రవిచంద్రకుమార్తె ఇటీవల మరణించడంతో వారి ఇంటికి కూడా వెళ్లి రవిచంద్ర కుటుంబాన్ని పరామర్శించారు. ఇక శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగలో టీడీపీ సీనియర్ నాయకులు రొమ్మాల బత్తిరెడ్డి కూడా మరణించారు. ఆయన మృతదేహానికి బృందమ్మ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తొట్టంబేడు మండలాధ్యక్షుడు రావిళ్ల మునిరాజా నాయుడు,నాయకులు గాలి మురళినాయుడు, చెంచయ్యనాయుడు, కామేష్యాదవ్, సుశేఖర్నాయుడు, రాజగోపాల్, రామయ్య, పెంచలయ్య, వెంకటయ్య, మురళి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయండి-సిపిఐ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఇల్లు లేనిపేదలకు ఇంటిస్థలాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సీపీఐ నాయకులు మించల శివకుమార్, రొద్ద గోపి ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంత వరకు నెరవేర్చకపోవడంతో దారుణమన్నారు. చెప్పిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం చెప్పినటువంటి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం తహసిల్దార్ లక్ష్మీనారాయణ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూ సి ఏరియా అధ్యక్షులు అధ్యక్షులు మురళి, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి మల్లికార్జున, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు రాజయ్య, గంగమ్మ, మునెమ్మ, చంద్రశేఖర్, ఆటో, అంబులెన్స్ బిల్డింగ్ వర్కర్లు, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొనడం జరిగింది

వెన్నుపోటు పొడిచేది వైఎస్ జగన్మోహన్ రెడ్డి కానీ కూటమి ప్రభుత్వం కాదు

విశాలాంధ్ర -పుంగనూరు: పట్టణంలోని తూర్పు మగసాల సమీపంలో ఉన్న తన నివాసంలో టిడిపి నాయకులు మధు రాయల్ సోమవారం రోజున పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రోజున వైసీపీ శ్రేణులు వెన్నుపోటు దినం పోస్టర్లో ఆవిష్కరించడం జరిగిందని దీన్ని ఖండిస్తూ నేను మీడియా సమావేశం నిర్వహిస్తున్నానన్నారు వెన్నుపోటు దినం వైసిపి పార్టీ నాయకులు కాదు చేయాల్సింది జగన్మోహన్ రెడ్డి చెల్లెలు షర్మిలమ్మ తల్లి విజయమ్మ వారికి వెన్నుపోటు పొడిచారని జగన్మోహన్ రెడ్డి పైన వెన్నుపోటు కార్యక్రమం చేయాలన్నారు రాష్ట్రంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించడం వైయస్సార్ పార్టీకి ఇష్టం లేదన్నారు అన్నా క్యాంటీన్లో ప్రారంభించి పేదవారికి ఐదు రూపాయలకే అన్నం పెడుతున్నామన్నారు డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు కూడా మా ప్రభుత్వం ప్రకటించిందన్నారు త్వరలో తల్లికి వందనం అన్నదాత సుఖీభవ లాంటి పథకాలు ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందన్నారు ఇలా ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందిస్తున్న కూటమి ప్రభుత్వంపై వైయస్సార్ పార్టీ వెన్నుపోటు దినం చేయడం హాస్యాస్పదంగా ఉంటుందన్నారు ప్రజలు గత ఎన్నికల్లో వైయస్సార్ పార్టీకి బుద్ధి చెప్పి 11 సీట్లకు పరిమితం చేసిన ఇంకా బుద్ధి రాలేదన్నారు ప్రజల్లో చిచ్చు పెట్టడానికి ఇలాంటి కార్యక్రమాలకు వైయస్సార్ పార్టీ శ్రీకారం చుట్టుతుందన్నారు వైసిపి ఏ కార్యక్రమాలు చేసిన ప్రజల నుండి మద్దతు లభించే ప్రసక్తే లేదని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్ద మోహన్ నాయుడు నూరుల్లా తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం పోస్టర్లు విడుదల

వైకాపా మండలాధ్యక్షులు నాగభూషణం రెడ్డి

విశాలాంధ్ర - చౌడేపల్లి మండలంలోని స్థానిక బస్టాండ్ నందు వైయస్సార్ విగ్రహం వద్దవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 4న ప్రజల కోసం చేపట్టిన వెన్నుపోటు దినం పోస్టర్లను సోమవారం స్థానిక బస్టాండ్ లో ఆ పార్టీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపి మండల అధ్యక్షులు నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ సూపర్ సిక్స్ పథకాలు అమలుకు నోచుకోలేదన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి,టిడిపి కూటమి ఏడాది పాలనలో వెన్నుపోటు పొడిచారన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదికి ఏడాది అవుతోందని,ఒక్క ఎన్నికల హామీని కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు.అందుకు నిరసనగా తమ పార్టీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు, సర్పంచ్ లు,యం.పి.టీ.సి లు, తదితర నాయకులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం కార్యక్రమానికి

పోలీసుల అనుమతి కోరిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర- పుంగనూరు: వైయస్సార్ పార్టీకి చెందిన చిత్తూరు మాజీ ఎంపీ ఎన్ రెడ్డప్ప మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష మండల ఎంపిపి భాస్కర్ రెడ్డి నాయకులు ఫక్రుద్దీన్ షరీఫ్ రాజశేఖర్ రెడ్డి ఖాదర్ బాషా బృందం జూన్ 4న వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో జరిగే వెన్నుపోటు దినం ర్యాలీకి సోమవారం రోజున పుంగనూర్ అర్బన్ సిఐ సుబ్బరాయుడు ను అనుమతి కోరడం జరిగింది ఈ సందర్భంగా మాజీ ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ జూన్ 4న జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమ నిర్వహణకు మూడు గంటల సమయం కావాలని అలాగే మూడోప్ప సర్కిల్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ ర్యాలీలో మాజీ మంత్రివర్యులు పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పాల్గొనడం జరుగుతుందని తెలియజేశామన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు కల్పించాలని కోరామన్నారు.

యోగ పై పోటీలు

విశాలాంధ్ర - కార్వేటి నగరం : సోమవారం గ్రామస్థాయి పోటీలలో గెలుపొందిన 10 10 నుండి 18 వయసు గల జూనియర్లకు మండల స్థాయిలో యోగ పోటీలు కార్వేటి నగరం మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణమునందు ఎంపీడీవో టీ చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాలామంది గ్రామస్థాయి నుండి పాల్గొన్నారు.

డిప్యూటీ తహశీల్దారు పై చర్యలు తీసుకోండి

ఎంపీపీ, వైస్ ఎంపీపీ కలెక్టర్కు ఫిర్యాదు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దారు మోహన్ పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రభుత్వానికి చెందిన కోట్లు విలువైన భూములను అక్రమంగా అమ్మేస్తున్నారనే ఆరోపణలతో,ఆయనపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు కలిసి ఫిర్యాదు చేశారు.అవినీతి, అక్రమాల వివరాలను కలెక్టర్కు అందజేశారు. మోహన్ ద్విచక్రవాహనంపై గ్రామాల్లో తిరుగుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను భూ ఆక్రమణదారులకు తప్పుచేస్తున్నారని ఆరోపించారు. కాలువలు,కుంటలు,మఠం భూములు, బంజరు భూములు సైతం లక్షలాది రూపాయల లావాదేవీలకు పాల్పడుతున్నారని తెలిపారు.డిప్యూటీ తహశీల్దారు ఆదేశం లేకుండా తహశీల్దారు కార్యాలయంలో ఒక్క ఫైలు కదలడం లేదని ఎంపీపీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన కలెక్టర్ వెంకటేశ్వర్, తగిన స్థాయిలో విచారణ జరిపించి డిప్యూటీ తహశీల్దారు మోహన్‌పై సంబంధిత చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 23 వినతులు

- అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 23 వినతులు వచ్చాయని కమిషనర్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా నలుగురు తమ సమస్యలు తెలుపగా, 19 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. బక్రీద్ కు ఈద్గా మైదానంలో ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ ఎస్.కె.బాబు కోరారు. కాగా ఎస్.ఎల్.వి. నగర్ నందు అక్రమ నిర్మాణాలు అరికట్టాలని, 6,7 వార్డుల్లో మెప్మా సంఘాలు జరిపేందుకు గదులు కేటాయించాలని, కె.బి.లే ఔట్ నందు ఆకతాయిల ఆగడాలు అరికట్టాలని, యు డి ఎస్ ఓవర్ ఫ్లో అరికట్టాలని, టిడిఆర్ ఇప్పించాలని, ఎమ్మార్ పల్లి 80 అడుగుల రోడ్డులో రోడ్డుపై వ్యాపారాలు చేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కరించాలని, గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద రోడ్డుపై వాహనాలు ఆపుతున్నారని, ఉప్పంగి హరిజనవాడలో ఆక్రమణలు అరికట్టాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

టిబి క్యాంపైన్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వేంకటేశ్వర్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, జిల్లా కుష్టు, క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీనివాసులరెడ్డి తో కలసి ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్, ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపైన్ బ్యానర్స్, పోస్టర్స్, పాంప్లెట్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టిబికి సంబంధించిన స్థిరమైన లక్ష్యాలను సాధించే ప్రయత్నాన్ని వేగవంతం చేయడానికి 33 రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాలను గుర్తించ బడిన 347 ప్రాధాన్యతా జిల్లాలలో 100 రోజుల తీవ్రతర మైన టిబి ముక్త అభియాన్ ను ప్రారంభించిందని తెలిపారు. ఇందులో ఎన్నికైన ప్రతినిధులు, మంత్రిత్వ శాఖలు, పాఠశాలలు, పంచాయితీ రాజ్ సంస్థలు స్వయం సహాయక బృందాలు, అంగన్ వాడీలు, స్థానిక ప్రభుత్వేతర సంస్థల భాగస్వామ్యంతో జన భాగీదారి కార్యక్రమాలు అమలు చేయబడుతాయని తెలిపారు. అలాగే టిబి పై అవగాహన పెంచడానికి ముందస్తు ఆరోగ్యం కోరుకునే ప్రవర్తనను ప్రోత్సహించడానికి ఇది ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎటిఓ డాక్టర్ శ్రీనివాసులరెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనందమూర్తి, టిబి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం కార్యాచరణపై నేదురుమల్లి సమీక్ష

విశాలాంధ్ర -వెంకటగిరి : ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 4న తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేసేలా వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మంగళవారం వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో వైఎస్ఆర్సిపి శ్రేణులతో సమీక్ష నిర్వహించనున్నారు. .వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పిలుపు మేరకు జూన్ 4న వెన్ను పోటు దినం నిర్వహించనున్న విషయం విధితమే. ఎన్నికల హామీలు అమలు చేయకుండా చంద్రబాబు మరోసారి ప్రజలకు వెన్నుపోటు పొడిచిన వైనాన్ని ప్రజలకు వివరించేలా రాపూర్ లో జరిగే కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యాలా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాచరణ అమలు చేసే క్రమంలో మంగళవారం వైఎస్ఆర్సిపి శ్రేణులతో కార్యక్రమం నిర్వహించనున్నారు.. కావున ఈ సమీక్షకు నియోజవర్గములోని నాయకులు, కార్యకర్తలు పాల్గొనవలనని తెలియజే యడమైనది

యోగాంధ్రను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: యోగాంధ్రను విజయవంతం చేద్దామని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్ రావు అన్నారు. 18వ వార్డు పరిధిలో సోమవారం సచివాలయ సిబ్బంది ఝాన్సీతో టీడీపీ నాయకులు కలిసి యోగాంధ్ర రిజిస్ట్రేషన్పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జూన్ 21న సుమారు 2కోట్ల మంది యోగాసనాలు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందోన్నారు. అందులో భాగంగా నెలరోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర యాప్లో తమ పేరును ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మానసికంగా, శారీరకంగా ఎంతో ప్రశాంత చేకూరుతుందన్నారు. యోగా ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలని తెలిపారు. జూన్ 21న విశాఖలో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొనే యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, వన్నెకుల క్షత్రియ సంక్షేమ సంఘం డైరెక్టర్ మిన్నల రవి, నాయకులు పేట బాలాజీరెడ్డి, దొరైరాజ్ రెడ్డి, మునిరాజాయాదవ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార దినోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర- నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేట లోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార దినోత్సవ కార్యక్రమంలో ప్రజా సమస్యలను పరిశీలిస్తున్న నాయుడుపేట తాసిల్దార్ రాజేంద్ర. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మండల సర్వేయర్ చరణ్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ గణేష్, కలిపేడు విఆర్ఓ మురళీలు ఉన్నారు.

పిజిఆర్ఎస్‌కు 275 అర్జీలు

అర్జీలనుత్వరగా పరిష్కరించాలి:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డి ఆర్ ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ లు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్ధవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని,ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్ధవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ, డిప్యూటీ కలెక్టర్లకు అందజేశారు. సోమవారం వివిధ సమస్యలపై 275 అర్జీలు అందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీనియర్ మెన్స్ క్రికెట్ సెలక్షన్స్

విశాలాంధ్ర - తిరుపతి : ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన (సిడిసిఏ) ఆధ్వర్యంలో నేడు జూన్ 3వ తేది మంగళవారం సీనియర్ మెన్స్ క్రికెట్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్(క్రికెట్ విజయ్)కార్యదర్శి రవి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంపిక ప్రక్రియ ఉమ్మడి చిత్తూరు జిల్లాలలోని వాల్మీకిపురం,తిరుపతి రెండు జోన్లలో నిర్వహించబడతాయన్నారు. చిత్తూరు మదనపల్లి డివిజన్ వాల్మీకిపురంలోని జీ.వి.ఎస్.సి.ఎస్ క్రీడ మైదానంలో,తిరుపతిలో స్థానిక మంగళం రోడ్డులోని కజారియా టైల్స్ ఎదురుగా ఉన్న సీవీ క్రికెట్ అకాడమీలో ఉదయం 9 గంటలకు సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సెలక్షన్స్ లో పాల్గొనే క్రికెట్ క్రీడాకారులు తెల్లని దుస్తులు, సొంత క్రీడా సామాగ్రితో పాటు ఆధార్ కార్డు తప్పక తీసుకురావాలని సూచించారు. కావున క్రికెట్ పై ఆసక్తి కలిగిన క్రీడాకారులు నేడు జరిగే క్రికెట్ సెలక్షన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.మరిన్ని వివరాలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా అసోసియేషన్ కోచ్ సునీల్ కుమార్ 9000214966,సిడిసిఏ జాయింట్ సెక్రెటరీ సతీష్ యాద వ్ 8886185559 లను సంప్రదించవలసిందిగా వారు కోరారు.

పశువుల ధానా పంపిణి

విశాలాంధ్ర–చౌడేపల్లి: మండలంలోని పశువైద్య కేంద్రం నందు సోమవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి పశువైద్యాధికారిపవన్ కుమార్పుంగనూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జి చల్లా రామచంద్ర రెడ్డి సూచనల మేరకు మండల కేంద్రమైన పశువుల వైద్యశాల నందు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడరి ద్వారా 135 బస్తాలు పశువుల ధాణాని రైతులకు అందజేసిన మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి)ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలిపునిచ్చారు. ఈ ప్రశువుల ధానా వల్ల పశువులకు మంచి పోషక విలువలు పెరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమములో వైద్య అధికారి, మండల నాయకులు ఆవుల రామచంద్ర,బాబు నాయుడు,గిరి రాజు ,సుబ్రహ్మణ్యం రాజు,పశువైద్య సిబ్బంది, మండలంలోని తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పొగాకు వినియోగంతో క్యాన్సర్ ప్రమాదం

విశాలాంధ్ర–బాలాయపల్లి : పొగాకు ఉత్పత్తుల వినియోగంతో నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉందని బాలాయపల్లి వైద్యాధికారి డాక్టర్ లియోన తెలిపారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం బాలాయపల్లి పిహెచ్ సి పరిధిలోని పెరిమిడి, జయంపు గ్రామాల్లో పింక్ బస్సుల ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. 120మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.పింక్ బస్సుల క్యాంపులు జరిగే ప్రదేశాలు..జూన్ 3న కామకూరు, పిగిలాం గ్రామాల్లో క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ప్రవంతి, డాక్టర్ పద్మావతి, ఎంపిపి జి.భాస్కర్ రెడ్డి, సర్పంచులు వనమ్మ, సిద్దయ్య, పంచాయితీ కార్యదర్శులు ఆర్ముగం, లీలావతి, మాజీ సర్పంచి మురళి, స్థానిక నాయకులు ఉదయభాస్కర్ యాదవ్, కార్తీక్ రెడ్డి, సిహెచ్ వో లు ఆర్.సుమంత్, కల్యాణి, ఏఎన్ఎంలు అనసూయ, మునేంద్ర, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా మత్యుంజయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని మత్యుంజయస్వామికి సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతిపూజ, కలశ స్థాపన పూజలు చేశారు. అనంతరం స్వామివారికి చందనం, నారికేళ్ళ, పసుపు, కుంకుమ, విభూది వంటి వాటితోఅభిషేకాలు చేశారు. అనంతరం సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులుచెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల హక్కులు కాలరాసేలా ప్రభుత్వ పాలన :మేరిగ మురళీధర్

విశాలాంధ్ర–గూడూరు : రాష్ట్రంలో ఏడాది క్రితం అధికారాన్ని చేపట్టిన కూటమి ప్రభుత్వం త్వరలోనే కూలిపోయే ప్రభుత్వమని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ జోస్యం చెప్పారు. ఏడాది పాలనా కాలంలో సంక్షేమ పథకాలు '0' అని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని విమర్శించారు. గూడూరు సనత్ నగర్‌లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టి ఈనెల నాలుగో తేదీకి ఏడాది పూర్తవుతుందని చెప్పారు. ఇచ్చిన హామీలను నిర్వీర్యం చేసినందుకు నిరసనగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గూడూరు నియోజకవర్గ ప్రజలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని వెల్లడించారు. హుందాగా రాజకీయాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు మెట్ట రాధాకృష్ణారెడ్డి, సుభాన్, యద్దల మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు దక్కే వరకు సీపీఐ పోరాటం

విశాలాంధ్ర–గూడూరు: పేదలకు ఇళ్ల స్థలాలు దక్కే వరకు సీపీఐ పోరాటం సాగిస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్ పేర్కొన్నారు.సోమవారం సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు గూడూరు సీపీఐ నియోజక వర్గ సమితి ఆధ్వర్యంలో పేదలతో కలిసి గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం నుండి టవర్ క్లాక్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి , సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో సుమారు వంద మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, శశి కుమార్ మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇవ్వాలన్నారు.ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలనీ పిలుపునిచ్చారు.ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్, ఏఐటీయుసి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే నెరవేర్చాలని , అర్హులైన పేదలకు నివేశ స్థలాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ ఏవో శిరీషాకి వినతి పత్రం, వంద అర్జీలను అందచేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్.కుమార్, ఏఐటీయూసి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ,కె.రాజా, కరిముల్లా, నరసింహులు శెట్టి, అబ్దుల్ బాషా,కృష్ణ, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు టి.మస్తానయ్య ,సీను, వెంకట య్య, రమణమ్మ, ఆ ఫ్రీన్, స లీ మా ఉష, మమత, బాన్సీకేవీ. ఐఎస్ఎఫ్ నాయకులు యశ్వంత్ దీపు, ప్రణయ్ కుమార్, శ్రీ వంతు, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

నగిరి మున్సిపాలిటీ పరిధిలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన : కోదండయ్య

విశాలాంధ్ర–పుత్తూరు : నగరి సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నగరిలో సిపిఐ పట్టణ కార్యదర్శి వేలన్ మురళి అధ్యక్షతన ఆర్డీవో కార్యాలయం దగ్గర ఇంటి స్థలానికి సంబంధించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ నగిరి మున్సిపాలిటీ పరిధిలో నిరుపేదలకు ఇంటి స్థలాల కేటాయించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను రెవెన్యూ అధికారులకు ఇవ్వడం జరిగింది. అర్జీలను పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో విచారించి నిజమైన పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నగిరి మున్సిపాలిటీలో పని చేయు మున్సిపల్ కార్మికులకు స్వీపర్స్ కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. నత్తం కండిగ దళితవాడలో నిర్మించుకున్న నివాసముంటున్న ఇండ్లకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరడం జరిగింది. నత్తం కండ్రిగ దళితవాడలో పూర్తిస్థాయిలో సర్వేయర్ ను కేటాయించి కట్టుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించి వెంటనే వాళ్ళకి రెండు సెంట్లు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్కడ అర్హులు అయిన వారికి ఇంటి స్థలాలు కూడా కేటాయించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో గారు మాట్లాడుతూ పూర్తిగా మీరిచ్చిన అర్జీలపై సర్వే చేస్తామని ఆ విధంగా రెవెన్యూ అధికారుల్ని మరియు సచివాలయ సిబ్బందిని పంపి క్షేత్రస్థాయిలో విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ మురళి సతీష్, భాషా సుబ్రహ్మణ్యం రాజేందర్ శేఖర్ యేసయ్య శిరవుదీన సెట్టు మహేంద్ర సురేష్ నాగూర్ ముత్తు రాజు వేలు నాగోమి చెందమారై సెల్వి ఎల్లమ్మ శ్యామల సుజాత ఏఐటియుసి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలివ్వాలి

సిపిఐ ధర్నాలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు బండి చలపతి, కత్తి రవి డిమాండ్

విశాలాంధ్ర–పుత్తూరు : పుత్తూరు సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద పట్టణ కార్యదర్శి డి మహేష్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి చలపతి, కత్తి రవి పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చి సంవత్సరం ఎన్నికలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం దారుణమని వెంటనే చెప్పిన వాగ్దానాలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఒక ఇంటిలో మూడు కుటుంబాల వారు జీవనం గడుపుతున్నారని పట్టణ ప్రాంతాలలో అద్దె ఇంట్లో ఉన్న నిరుపేదలు చాలీసాలని సంపాదనతో సొంత ఇంటి లేక భవనాలలో ఉంటూ జీవనం గడుపుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగానే పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు హిందూ స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కూటమి ప్రభుత్వం చెప్పినటువంటి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి గోపి, కృష్ణారెడ్డి, మనీ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కార్యదర్శి రమణ, అభి లబ్ధిదారులు రోజా ,మీనా, సుబ్బమ్మ, సూరి ,రాము తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే వీధి దీపాల వెలుగులు...పట్టించుకోని అధికారయంత్రాంగం

విశాలాంధ్ర–గూడూరు : గూడూరు పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో గతంలో మంజూరు చేసిన జగనన్న కాలనీల్లో పట్ట పగలే వీధి దీపాలు వెలుగుతున్నా..విద్యుత్ అధికారులు పర్యవేక్షణ కరువై వారి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నాయి.. గత నెల రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని, సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు స్థానికులు చెబుతున్నారు.దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో వీధిదీపాలు నిరంతరం వెలుగుతూనే ఉంటాయి. పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుంది. ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ని అందించ డానికి వేల కోట్లు వెచ్చిస్తున్నా.. విద్యుత్ ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక్క నెల ఆలస్యమైనా చెల్లించుకున్నారు.పేదల గృహ విద్యుత్ బిల్లు చెల్లించకుంటే విద్యుత్ సరఫరా నిలిపివేసే ఆ శాఖ సిబ్బంది ఈ విధంగా విద్యుత్ వృధా అవుతుంటే పట్టించుకోకపోవడంపై అధికారుల నిర్లక్ష్యం ఏపాటిదో అర్థం అవుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆయా ప్రాంతాల్లో వీధిలైట్లను పట్టపగలు వెలగకుండా రాత్రులు మాత్రమే వెలిగేలా సక్రమంగా నిర్వహణ చర్యలు తీసుకొని విద్యుత్ వృధాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

డంపింగ్ యార్డ్ ఏర్పాటు వద్దు..మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కొన్నెంబట్టు గ్రామస్తులు

విశాలాంధ్ర–సులూరుపేట : తిరుపతి జిల్లా సులూరుపేట నియోజకవర్గ పరిధిలోని కొన్నెంబట్టు గ్రామం సరిహద్దులో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనపై గ్రామస్థుల అభ్యంతరం పై మున్సిపల్ కమిషనర్ చిన్నయ్యను గ్రామస్తులు కలిసి వినతిపత్రం అందజేశారు. సూళ్లూరుపేట మండలం పరిధిలోని కొన్నెంబట్టు గ్రామానికి చెందిన గ్రామస్తులం, ఈ మనవి ద్వారా మా ఆందోళనను మీ దృష్టికి తీసుకువచ్చుచున్నాము.మా గ్రామంలో సుమారు వంద సంవత్సరాలుగా 500 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇక్కడి భూగర్భ జలాల్లో కలుషితతత (సుద్ద) ఉండటంతో చాలామంది కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. ఇప్పటికే ఆరోగ్య పరంగా కొంతమంది చనిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు మా గ్రామ ప్రజలు, ఇప్పుడు డంపింగ్ యార్డ్‌ను మా గ్రామ సరిహద్దులో స్థాపించాలన్న ప్రణాళికతో మరింత భయాందోళనకు గురవుతున్నారు.ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ స్థలం, మన్నారుపోలూరు – కొన్నెంబట్టు సరిహద్దులో ఉండటం వల్ల మా గ్రామంలో ప్రత్యక్షంగా కలుషిత వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. అదేవిధంగా, ఈ ప్రాంతంలోని ఉండే బోర్‌వేళ్లు వాటర్ ను మా గ్రామ ప్రజలు త్రాగునీటి అవసరాలకు ఉపయోగించుకుంటున్నారు. డంపింగ్ యార్డ్ వల్ల వాటిపై ప్రభావం పడే ప్రమాదం ఉంది.ఇంకా, అదే ప్రదేశంలో ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా పేదలకు టిట్కో గృహాలు నిర్మాణంలో ఉన్నాయి. ఆ గృహాల మధ్యలోనే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం అనైతికమేగాక ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తుంది.కాబట్టి, మా గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ డంపింగ్ యార్డ్‌ను జనవాసాల నుండి దూరంగా ప్రత్యామ్నాయ ప్రాంతంలో ఏర్పాటు చేయవలసిందిగా మేము మనవి చేస్తున్నాము.మీ ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకొని మా గ్రామాన్ని ఈ కలుషిత ప్రమాదం నుండి రక్షించాలని మనవి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు చిన్నం పెంచలయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పార్థసారథి, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఇలాప.నాగేంద్రబాబు, సూళ్లూరుపేట సిపిఐ నగర్ కార్యదర్శి ఆనందబాబు, నియోజకవర్గ కార్యదర్శి తేరే సూర్య మరియు కొన్నెంబట్టు గ్రామస్తులు పాల్గొన్నారు

పసుపులేటి హరిప్రసాద్ను సన్మానించిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-సత్యవేడు: డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ను సత్యవేడు నియోజకవర్గంలోని పలువురు జనసేన నాయకులు సన్మానించారు. సోమవారం విజయవాడలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హస్త కళాకారుల చైర్మన్గా పసుపులేటి హరిప్రసాద్ పదవి ప్రమాణం చేశారు. ఈ నేపథ్యంలో సత్యవేడు నియోజకవర్గం జనసేన నాయకులు, కానాల బాలమురళీకృష్ణ ,ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి తడ శ్రీనివాసులు,పసుపులేటి విజయ్ కుమార్ తదితరులు విజయవాడ హస్త కళాకారులు లేపాక్షి కార్యాలయంలో నూతనంగా పదవి ప్రమాణం చేసిన పసుపులేటి హరిప్రసాద్ను కలిసి సాలువ కప్పి పూలమాలతో సత్కరించారు.

“రెండవసారి వరించిన రాష్ట్ర వైయస్సార్సీపి యువజన విభాగ కార్యదర్శి పదవి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండల యువకుడు కిషోర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా రెండవసారి నియమించడం జరిగినది. ఈ పదవి రెండవసారి తనకు రావడంతో కిషోర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ పదవి తమకు రావడానికి ప్రధాన కారణభూతులు జగన్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పలమనేరు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు వెంకటేగౌడ మాజీ రాష్ట్ర కార్యదర్శి మొఘసాల కృష్ణమూర్తి, రెడ్డమ్మ రాష్ట్ర ఎంపీపీ అధ్యక్షులు మొగసాల రెడ్డప్ప,శోభమ్మ లకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం విలేకరుల ప్రశ్నలకు సమాధానాలిస్తు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నేను ఎన్నో సేవలు చేసినందుకు ఈరోజు నాకు ఈ పదవి దక్కిందని, ఇంకా రాష్ట్ర ప్రజలకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు, నేను ఎంతో రుణపడి ఉంటానని,రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు ,రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఇంకొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన ఆశీర్వాదాలతో వైయస్సార్ పార్టీలో కొనసాగుతూ ప్రజలకు తన శాయశక్తుల సేవలు చేసుకుంటానని తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి

హరిప్రసాద్ ని సన్మానించిన చంద్రగిరి జనసేన సీనియర్ నాయకులు

విశాలాంధ్ర - చంద్రగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిఏసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడ లేపాక్షి భవనంలో ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గం నుండి జనసేన పార్టీ సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి, దండు లక్ష్మీపతి, పొర్లు దండాల ఈశ్వర్ రాయల్, మరియు నాయకులు విజయవాడలోని ప్రమాణ స్వీకారానికి విచ్చేసి పసుపులేటి హరి ప్రసాద్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి పంచలోహాల వినాయక స్వామి విగ్రహం బహుమతిగా అందజేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి జనసేన పార్టి నాయకులు, వీర మహిళలు కార్యకర్తలు మరియు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో తపసి మురళి రెడ్డి మాట్లాడుతూ మా అధిష్టాన నాయకుడు కొణిదల పవన్ కళ్యాణ్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తూ అదేవిధంగా ప్రజలకు తనదైన శైలిలో అండగా ఉంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తారు అన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు లాగా ఆస్తులు కూడబెట్టుకోవడం కాదు , అప్పులను కూడా పెట్టుకోవడం మా నాయకుడి లక్ష్యం అని వైయస్ఆర్సీపీ పార్టీ పూర్తిగా పతనం అయిపోవడం ఖాయమని కూటమి ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ అభివృద్ధి పనులను ఆపడం ఎవరి వలన సాధ్యం కాదని తెలిపారు.

రహదారి భద్రతను మెరుగు పరచడమే లక్ష్యం : ఎస్ఐ అనిత

విశాలాంధ్ర- చంద్రగిరి : రహదారి భద్రత ను మెరుగు పరచడమే లక్ష్యమని ఎస్.ఐ.అనిత తెలిపారు. శ్రీనివాస మంగాపురంలో ట్రాఫిక్ తనిఖీ చేసి హెల్మెట్, లైసెన్స్లపై వాహనదారులు కు అవగాహన కల్పించారు. డిఎస్పి ప్రసాద్ మరియు సిఐ సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై అనిత, ఎఎస్ఐ నాగమణి నేతృత్వంలో శ్రీనివాస మంగాపురంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ వినియోగం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు, లైసెన్స్లను తనిఖీ చేశారు. రహదారి భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు.

కూటమి ప్రభుత్వం పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్న నేటి వరకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయలేదని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానంలో భాగంగా వెంటనే మంజూరు చేయాలని సిపిఐ నాయకులు పి బాలకృష్ణయ్య ఆధ్వర్యంలో వెంకటగిరి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రాధాకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా- అర్బన్ ప్రాంతంలో 2 సెంట్లు ఇంటి జాగా రూరల్ ప్రాంతంలో 3 సెంట్లు ఇంటి జాగా ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయల రుణ సదుపాయం కల్పించాలని సూపర్ సిక్స్ హామీలు అమలు రి ఎమ్మార్వో ,ప్రజా సమస్యలను పరిష్కరించాలని కూటమీ ప్రభుత్వం ప్రజలకు చేస్తానన్న హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు అనంతరం వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి పల్లిపాడు బాలకృష్ణని మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం చేస్తామని అర్హులైన పేదలకు స్థలాలు వెంటనే మంజూరు చేయాలన కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటినే కచ్చితంగా అమలు చేయాలని చేసే వరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ ధర్నాలు సుమారు 50 మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిపి నియోజకవర్గ కార్యదర్శి పల్లిపట్టి బాలకృష్ణ. స్ట్రీట్ వెండర్స్ నాయకులు టౌన్ అధ్యక్షులు, నరసింహులు సెక్రెటరీ మునీంద్ర, సిపిఐ నాయకులు అంకయ్య, కార్మికులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి :సిపిఐ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర- బుచ్చినాయుడు కండ్రిగ : కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ డిమాండ్ చేశారు.సిపిఐ రాష్ట్ర సమితి నేతల ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయం వద్ద ఇంటి స్థలాల కొరకు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి మొండి వైఖరి చూపుతున్నారన్నారు. రాష్ట్రం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి విఫలం చెందిందని చెందిందని విమర్శించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్ష రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య మాట్లాడుతూ మండలంలోని వి.ఎస్.పురం, కనమనంబేడు, కారణి మిట్ట, ఈ.బి.సి కాలని గ్రామాల పేదలకు ఇల్లు నిర్మాణానికి మరియు చిన్న సన్న కారు రైతుల రుణమాఫీలకు నిధులు మంజూరు చేయాలన్నారు, పేద ప్రజలకు తల్లికి వందనం ద్వారా నిధులు మంజూరు చేస్తామన్న ప్రభుత్వం పాఠశాలలో ప్రారంభిస్తున్నప్పటికీ నేటికి అమలుకాని పథకం కాలేదని ఎద్దేవా చేశారు, సూపర్ సిక్స్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రజలను ఆదుకోవాలన్నారు. ప్రతి అర్హత కలిగిన నిరుపేదల ఎర్రజెండా నిరంతరం పోరాడుతుందన్నారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను భారత కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు, ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతరం ఎం.ఆర్.ఐ మించల నల్లయ్య ,సీనియర్ అసిస్టెంట్ నాగరాజు రెడ్డి,లకు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో వి ఎస్ పురం గ్రామస్తులు వెంకట కృష్ణయ్య, కృష్ణయ్య, చంద్రమ్మ, షణ్ముఘం, గోయల్ బాబు, గిరిజనులు పాల్గొన్నారు.

“మండలంలో మహాగని కలప చెట్ల పెంపకం”

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలం లో మహాగని కలప చెట్లను పండిస్తున్నారు. బైరెడ్డిపల్లి మండలం మిట్టపల్లి కి చెందిన జగన్నాథం రెడ్డి అనే రైతు మూడెకరాలలో ఈ మహాగని చెట్లను పెంచుతున్నాడు. ఈ చెట్ల మధ్యలో అంతర పంటగా క్యాబేజీని పండించారు.అటవీ శాఖ అధికారుల ప్రోత్సలంతో ఈ చెట్లను పండించుకోవచ్చు ఈ చెట్లను పండించుకోవడానికి మధ్యవర్తులు ఉంటారు మూడు సంవత్సరాల తర్వాత ఎకరానికి 50 వేల వరకు ఇస్తున్నారని రైతు తెలియజేశాడు.చెట్టుకి చెట్టుకి మధ్య దూరం 10 అడుగుల వరకు పెట్టవచ్చును, మూడు అడుగుల లోతు రెండు అడుగుల వెడల్పుతో గోతిని తవ్వి నాటవచ్చునున్నారు. నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలైన చిక్కుడు కాలీఫ్లవర్ వంటి పంటలను పండించుకోవచ్చని రైతులు తెలియజేశారు. ఎర్రచందనం తర్వాత అంతటి ఖరీదైన పంటగా భావించే ఈ చెట్ల పెంపకం మండలంలో జరుగుతున్నది.ఈ చెట్లు 12 సంవత్సరాల వరకు పెంచినట్లయితే దీని కలప ఎక్కువ ధరలకు అమ్ముడుపోతుందని. విదేశాల నుండి దిగుమతి చేసుకున్న ఈ వంగడం వల్ల ఖరీదైన కలప పొందవచ్చు.ఈ కలపను ముఖ్యంగా షిప్పులు పడవల తయారీలో సంగీత వాయిద్యాలు తయారీలో గృహోపకరణాలు కిటికీలు తలుపులు వంటి తయారీలలో ఉపయోగించవచ్చు. ఈ కలప టేకు కన్నా మంచి ధర పలుకుతున్నది,ఈ కలప నీళ్లలో ఎన్ని రోజులు నానబెట్టిన చెక్కుచెదరదు, టేకు చెట్లు కన్నా తొందరగా ఈ చెట్లు పెరుగుతాయి, ధర పరంగా కూడా టేకు కన్నా ఎక్కువగా ఉంటుంది. ఇప్పట్లో ఈ కలపకు ఎక్కువ డిమాండ్ కూడా ఉన్నట్లు తెలుస్తుంది.ఈ చెట్లకు ఆరు సంవత్సరాల తర్వాత స్కైఫ్రూట్ తనే కాయలు కాస్తాయి ఈ కాయలను ఆయుర్వేద మందులకు వాడుతారు. ఈ మందులు మధుమేహము బీపీకి పనిచేస్తుందని నిపుణులు తెలియజే స్తున్నారు. ఎకరానికి 500 చెట్ల వరకు పెంచవచ్చునని ఒక చెట్టు ధర 40 రూపాయలు వరకు ఉంటుందని మండల రైతులు తెలియజేస్తున్నారు. ఈ చెట్లను పండించడంతో వాతావరణంలో ఆక్సిజన్ శాతం కూడా పెరుగుతుందని దీనివల్ల పర్యావరణానికి లాభదాయకమని, అందువలననే ప్రభుత్వం కూడా దీన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ చెట్లను మూడు సంవత్సరాలు పరిరక్షించుకున్నట్లయితే ఎండలను తట్టుకొని మంచిగా ఏపుగా పెరుగుతాయని,వర్షాభావ ప్రాంతాల్లో ఇది ఎంతో మంచిదని,దీర్ఘకాలిక లాభాలను పొందవచ్చునని తెలుస్తున్నది. ఒకటి రెండు సంవత్సరాల వరకు మాత్రమే ఈ చెట్లపై చీడపీడలు ఆశించవచ్చునని,దాని తర్వాత వీటికి ఎటువంటి తెగులు పట్టదని తెగులు పట్టిన గాని గోమూత్రంతో ఆవు పేడ ఎరువుగా వేసి తొలగించుకోవచ్చు అన్నారు.ప్రతి ఒక్కరూ ఈ పంట గురించి తెలుసుకోవడం ఎంతైనా శ్రేయస్కారం అని తెలుస్తున్నది.

మానవతా దృక్పధంతో వ్యవహరించాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 299 అర్జీలు : జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పధంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించారు. అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ అర్జీలను, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ -158, పంచాయతీ రాజ్ -23, వాటర్ రిసోర్సెస్ -2, పోలీస్ శాఖ -15, సాంఘిక సంక్షేమ శాఖ -1, రూరల్ పావర్టీ -13, రూరల్ డెవలప్మెంట్ -2, సివిల్ సప్లై -15, విద్యా శాఖ -4, ఎస్ఎస్ఎల్ఆర్ -16, ఏపీఎస్పీడిసిఎల్ -8, ఏపిఎస్డబ్ల్యుఆంఇఈఎస్ -7, ఎంప్లాయ్ మెంట్ %d% ట్రైనింగ్ -1, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -12, దేవాదాయ శాఖ -2, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి -1, పబ్లిక్ హెల్త్ -3, మెడికల్ ఎడ్యుకేషన్ -1, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -3, జిఎస్డబ్ల్యుఎస్ -2, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ -4, ఏపి స్టేట్ క్రిస్టియన్ మైనారిటీస్ -1, అటవీ శాఖ -2, ఏపి స్టేట్ ఇరిగేశన్ -1, కార్మిక శాఖ -1, వికలాంగులువయో వృద్ధుల శాఖ -1 వెరసి మొత్తం 299 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

మామిడికిగిట్టుబాటు ధరను కల్పించండి

- తోతాపురి కాయలను పరిశ్రమలు కొనుగోలు చేసేవిధంగా చర్యలు చేపట్టండి

- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర -చిత్తూరు: మామిడి సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మామిడి రైతులకు అధికారులు అండగా నిలవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సోమవారం ఓ ప్రకటనలో సూచించారు. అదే సమయంలో తోతాపురి మామిడిని పరిశ్రమలు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ఆదుకోవాలని ఆదేశించారు. . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మామిడి రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మామిడి బోర్డ్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మామిడి రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తుండడం అభినందనీయమన్నారు. మామిడి సీజన్లో మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే అంశం పై ఇప్పటికే పలుమార్లు ప్రజా ప్రతి నిధులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, ఆ దిశగా దిశా నిర్దేశం కూడా చేసినట్లు ఆయన వివరించారు. అయితే సమీక్షా సమావేశాల సందర్భంగా తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి వాటిని తూచా తప్పకుండా అధికారులు అమలుపరచడం ద్వారా మామిడి రైతులకు మేలు చేసిన వారి మవుతామని అభిప్రాయపడ్డారు. అలా కాదని, అలసత్వం వహిస్తే సమస్య ఉత్పన్నమవుతుందనే విషయాన్ని జిల్లా యంత్రాంగం గ్రహించాలన్నారు. మామిడి రైతుల విషయంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి, మామిడి రైతులకు న్యాయం చేయాలని తెలియజేశారు. అప్పుడే ప్రభుత్వ ఆశయం కూడా నెరవేరుతుందని , మామిడి రైతుల కష్టానికి ఫలితం దొరుకుతుందని తెలిపారు.

మా ఊరు గుర్తుందా?

- రోడ్డు సౌకర్యం లేని నాగిరెడ్డిపల్లి ఎస్టీ కాలనీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం మండల పరిధిలోని డిఎం పురం పంచాయతీ మూలఖండిగా గ్రామం అనే ఊరు ఒకటి ఉంది అని గుర్తుందా అని అధికారులను, రాజకీయ నాయకులను అక్కడి వాసులు అంటున్నారు. గత 30 సంవత్సరాలాగా ములకండిగా మీదుగా నాగిరెడ్డిపల్లి గిరిజన కాలనీకి రోడ్డు సౌకర్యం లేక అక్కడివాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. స్కూలు, హాస్పిటల్, రైతులు పొలాలకు వేడానికి కూడా అసౌకర్యమైన రోడ్డులు, పిల్లలను బైక్ లో స్కూల్ కి తీసుకెళ్లి క్రమంలో రోడ్డు కోతలకు గురికావడంతో కింద పడిపోవడం చిన్న పిల్లల దెబ్బలు తగడం తరచుగా జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వాలకు ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు గిరిజనులకు ఎంతో అభివృద్ధి చేస్తామని చెప్పి ఆచరణలో అది సాధ్యం కావడం లేదని తెలిపారు. మూలకండిగా గ్రామం నుండి దాదాపుగా మూడు కిలోమీటర్లు ఉంటుందని కాలనీవాసులు పేర్కొన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు. కూటమి ప్రభుత్వంలో అయినా జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మా సమస్యలను పరిష్కరిస్తారని అనుకుంటున్నామన్నారు. గుంతల మయంగా ఉన్న రోడ్డు గుంతలమయంగా ఉన్న రోడ్డు వల్ల ప్రమాదం జరిగితే ఎలా వెళ్లాలి మా గ్రామంలో పాము కాటుకు లేదా అనారోగ్యంగా ఉన్నప్పుడు ఆసుపత్రికి ఎలా వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. మేము ఆసుపత్రికి వెళ్లే సమయానికి పురాణాలు పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. జడ్పీ సీఈవో లేదా గిరిజన అభివృద్ధి అధికారులు చొరవ తీసుకొని రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలి.ఎం బాలకృష్ణ నాగిరెడ్డిపల్లి దారి చూపండి మూడు కిలోమీటర్ల దూరం వరకు నాగిరెడ్డిపల్లి ఎస్టీ కాలనీ దారి ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్డు సౌకర్యం ఉంటే మాకు బిడ్డలను మంచి పాఠశాలలో చేర్పిస్తే చదువుకుంటారని అన్నారు. చాలా గ్రామాలకు ప్రభుత్వాలు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిందన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చొరవ చూపి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు.ఏ భాస్కర్ ముల కండిగ నాగిరెడ్డిపల్లి ఎస్టి కాలనీ వద్ద అధ్వానంగా ఉన్న రోడ్డు మూలకండిగా నుంచి నాగిరెడ్డిపల్లి ఎస్టీ కాలనీకి వెళ్లి రోడ్డు అధ్వానంగా ఉన్న దృశ్యం.

సత్యవేడులో ప్రారంభానికి నోచుకోని జడ్పీ అతిథి భవనం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడులో మరమత్తు పనులు పూర్తయి ఏడాది దాటిన ఇంతవరకు జడ్పీ అతిథ భవనం ప్రారంభానికి నోచుకోకపోతోంది. గతంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో జడ్పీ అతిథి భవనం నిర్వహణ జరిగింది.అయితే పర్యవేక్షణ లోపించడంతో ఐదేళ్ల క్రితమే జడ్పీ అతిథి భవన నిర్వహణ బాధ్యతలను మండల పరిషత్ అధికారులకు అప్పగించారు.ఇదే సమయంలో జడ్పీ అతిథి భవనం పూర్తిగా మరమ్మతుకు గురి అయ్యాయి.ఈ నేపథ్యంలో జడ్పీ అతిథి భవనాన్ని పూర్తిస్థాయిలో మరమ్మతు చేయడానికి గత ప్రభుత్వ హయాంలోనే స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి సారించారు. ప్రత్యేకంగా జడ్పీ అతిథి భవనాన్ని బాగు చేయడానికి సత్యవేడు జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి ప్రయత్నించడం జరిగింది.ఇందులో భాగంగానే జడ్పీ అతిథి భవన మర మ్మతు పనుల కోసం మూడేళ్ల క్రితం 20 లక్షల రూపాయలు జడ్పీ నిధులు మంజూ రయ్యాయి.ఈ క్రమంలో సంబంధిత గుత్తేదారులు మరమ్మతు పనులను ప్రారంభించారు. ఇందులో భాగంగానే గోడల పగుళ్లు,స్లాబ్ లీకేజ్ అరికట్టడం,దెబ్బతిన్న తలుపులు కిటికీలు తొలగించి కొత్తవి ఏర్పాటు,అడుగుభాగం టైల్సో పటిష్టం చేయడం,విద్యుద్దీకరణ పనులు,నీటి సరఫరా పైపైన్లు వంటి పనులు పూర్తయ్యాయి.దీంతోపాటు భవనానికి రంగులు వేయడం జరిగింది.అయితే ఈ పనులు జరిగే ఏడాది పూర్తి గావస్తున్న ఇంతవరకు జడ్పీ అతిథి భవనం ప్రారంభానికి నోచుకోలేకపోతోంది.జడ్పీ అతిథి భవనానికి అవసరమైన కుర్చీలు,టేబులు,సోఫాలు, ఏసీలు వంటివి కొనుగోలు చేయడానికి దాదాపు 5 లక్షల రూపాయలతో కొత్త ప్రతిపాదనలను సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీర్లు ఆరు నెలల క్రితమే ఉన్నతాధికాలకు పంపినట్టు మండల పరిషత్ ఏఈ ఇబ్రహీం ఖాన్ చెప్పారు.అయితే ఇంతవరకు దీనిపై ఎటువంటి ఆమోదం రాకపోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.ఇంత ఖర్చు చేసి భవనాన్ని పూర్తిగా మరమ్మతు చేసిన కేవలం ఐదు లక్ష రూపాయలు నిధులు మంజూరు చేయకపోవడంతో జడ్పీ అతిథి భవనం నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం ఉన్నతాధికారులు ఎవరు వచ్చిన అటవీ శాఖ అతిథి భవనాలకు వెళ్లే పరిస్థితులు దాపురించాయి. పైగా దీనిపై ప్రస్తుత ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో జడ్పీ అతిథి భవన రిబ్బన్ కటింగ్ ముహూర్తం ఎప్పుడోనని స్థానికులు పలువురు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి జడ్పీ అతిథి భవనానికి అవసరమైన ఫర్నిచర్ కొనుగోలుకు నిధులు మంజూరు చేయడంతో పాటు భవనాన్ని ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నిరుపేదలకు ఇల్లు పట్టాలు ఇవ్వాలి: సిపిఐ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సిపిఐ నాయకులు వెంకటరమణారెడ్డి రామ్మూర్తి మున్న పట్టణంలో ఉన్న ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం రోజున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పట్టణ పరిధిలో వేలాదిమంది ఇల్లు స్థలాలు లేక ఇల్లు కట్టుకోలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు వారందరినీ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ పట్టణంలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న కనుచూపుమేర కూడా అలాంటి ప్రయత్నం చేయలేదన్నారు ఇప్పటికైనా ఇల్లు పట్టాలు మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు లేని పక్షాన భారీ ఎత్తున సిపిఐ ఆధ్వర్యంలో నిరసన రిలే దీక్షలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు అనంతరం ఎమ్మార్వో రాముకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేకమంది ఇల్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.